క్లుప్తంగా

సమస్యలు తలెత్తకుండా పరీక్షలు

సర్పంచ్ మహేందర్‌రెడ్డి



మొయినాబాద్‌రూరల్: కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ మహేందర్‌రెడ్డి

మొయినాబాద్ రూరల్: సమస్యలు తలెత్తక ముందే ప్రతీ ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని కాసింబౌలి సర్పంచ్ మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కాసింబౌలిలో కంటి వెలుగు శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పరీక్షల్లో అవసరమైన వారికి సర్పంచ్ కంటి అద్దాలు పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. నాలుగు రోజులపాటు నిర్వహించే ఈ శిబిరాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ కల్పన, గ్రామస్తులు, కంటి వెలుగు వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కృత్రిమ ఇసుక ఫిల్టర్ల ధ్వంసం



ఇసుక ఫిల్టరును ధ్వంసం చేయిస్తున్న రెవెన్యూ, పోలీస్ సిబ్బంది

కేశంపేట: మండల పరిధిలోని చౌలపల్లి గ్రామంలో అక్రమంగా కొనసాగుతున్న కృతిమ ఇసుక ఫిల్టర్లపై రెవెన్యూ, పోలీస్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. గ్రామానికి చెందిన మహేశ్, సాటు శేఖర్, శ్రీశైలం, కృష్ణ, యకూబ్ అక్రమంగా ఏర్పాటు చేసుకున్న కృతిమ ఇసుక తయారీ స్థావరాల పై దాడులు చేసి ఫిల్టర్ బెడ్లను, వాగుకు అడ్డంగా నిర్మించుకున్న కట్టలను జేసీబీ సాయంతో తొలగించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నివేదిత, పోలీస్ సిబ్బంది, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

'నమో ఆరోగ్యమస్తు'ను సద్వినియోగం చేసుకోండి

బీజేపీ సీనియర్ నేత విష్ణువర్ధన్‌రెడ్డి



రోగులకు మందులు అందజేస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి

కేశంపేట: పాలమూరు ఛారిటబుల్ ట్రస్టు అధ్వర్యంలో నమో ఆరోగ్యమస్తు పేరుతో గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ సీనియర్ నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని లాలాపేట, ఉమ్మెంత్యాల్, రేగడి చిల్కమర్రి, ముట్పూర్, టేకులపల్లి గ్రామాల్లో శుక్రవారం వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాల్లో విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉచిత సేవలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోహన్‌సింగ్, లష్కర్ నాయక్, అంజన్న, వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, అశోక్, చంద్రశేఖర్, కృష్ణ, ఆగమయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారులకు గొడుగుల పంపిణీ



గొడుగులు పంపిణీ చేస్తున్న విజయలక్ష్మి

శంకర్‌పల్లి: వీధి వ్యాపారులకు ఎండ తీవ్రత నుంచి రక్షణ కల్పించేందుకు ఆర్‌ఆర్ ఫౌండేషన్ తరుపున చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి గొడగులు పంపిణీ చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం పట్టణ కేంద్రంలోని వీధి వ్యాపారులకు మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి గొడుగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్ రాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శశిధర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పాపారావు, కౌన్సిలర్లు చంద్రమౌలి, రాధ, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు వాసుదేవ్ కన్నా, నాయకులు గోపాల్‌రెడ్డి, బాలకృష్ణ, వెంకట్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, మధు పాల్గొన్నారు.

నేడు 'గిరిజనోత్సవం'

మంచాల: రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండల పరిధిలోని పటేల్ చెరువు తండాలో గిరిజనోత్సవం నిర్వహిస్తామని ఎంపీడీఓ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనం కూడా ప్రారంభిస్తారని తెలిపారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, ఆర్డీఓ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు సకాలంలో హాజరు కాగలరని కోరారు.



షాద్‌నగర్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



కొత్తూరు: పట్టణ ప్రగతి వేడుకల్లో బతుకమ్మ ఎత్తుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య

పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

షాద్‌నగర్: పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీలో నిర్వహించిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయితే చీకట్లు కమ్ముకుంటాయన్న నేతలు ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఆశ్చర్యపోతున్నారన్నారు. బంగారు తెలంగాణగా మార్చేందుకు సీఎం కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. తొమ్మిదేళ్లలో రాష్ట్రం ఎంతో పురోభివృద్ధి సాధించిందన్నారు. పట్టణాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని చేపట్టిందని వివరించారు. తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మాడల్‌గా మారిందన్నారు. గతంలో షాద్‌నగర్ పట్టణంలో 2,025 మందికి మాత్రమే పెన్షన్లు వచ్చేవని, ప్రస్తుతం 4,175 మంది పెన్షన్లు తీసుకుంటున్నారని, ఇందుకు ప్రభుత్వం ప్రతీ నెల రూ.87లక్షలు ఖర్చు చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజన్, కమిషనర్ వెంకన్న, రాష్ట్ర సహకార సంఘం చైర్మన్ రాజావరప్రసాద్, జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, నోడల్ ఆఫీసర్ భాస్కర్, మాజీ చైర్మన్ విశ్వం, నారాయణరెడ్డి, కౌన్సిలర్లు పార్టీ నేతలు పాల్గొన్నారు.

ఆదర్శంగా పట్టణ ప్రగతి

కొత్తూరు: పట్టణాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన పట్టణ ప్రగతి దేశంలోని ఇతర పట్టణాలకు ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కొత్తూరు మున్సిపాలిటీలో శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టణ ప్రగతి దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం కార్యాలయం ఆవరణలో జాతీయజెండాను ఆవిష్కరించి మహిళ సంఘాల సభ్యులకు రూ. 1.20 కోట్ల రుణాల చెక్కులు, పారిశుద్ధ్య సిబ్బందికి పీపీఈ కిట్లను అందజేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, కౌన్సిలర్లు, ప్రజలు పట్టణంలో ర్యాలీ నిర్వహించి పాత జాతీయ రహదారిపై మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ ఈట గణేశ్, కమిషనర్ వీరేందర్, వైస్ చైర్మన్ రవీందర్, తహసీల్దార్ రాములు, ఎంపీడీఓ శరత్‌చంద్రబాబు, నాయకులు దేవేందర్‌యాదవ్, జనార్ధన్‌చారి, యాదయ్య, రాజేందర్‌గౌడ్, రవినాయక్, బాల్‌రాజు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు బాగుంటేనే గ్రామాల అభివృద్ధి

నందిగామ: రోడ్లు బాగుంటేనే గ్రామాలు సైతం అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. మండల కేంద్రం నందిగామలో సర్పంచ్ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో పాత జాతీయ రహదారి నుంచి బైపాస్ రోడ్డు వరకు నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. నందిగామ మండల కేంద్రంగా మారినప్పటినుంచి వాహనాల రద్దీ పె రిగిందన్నారు. స్థానికుల ఇబ్బందులను చూసిన సర్పంచ్ వెంకట్‌రెడ్డి రోడ్డు విస్తరణతో పాటుగా రెండు వరుసలుగా సీసీ రోడ్డు వేసి కొంత మేరకు బీటీ రోడ్డును సైతం వేసేందుకు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. సీడీఎఫ్ నిధులు రూ.36 లక్షలు, ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.60 లక్షలతో ఈ రోడ్డును నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

రోడ్డుకు సరిపడా నిధులు ఇస్తా..

పాత జాతీయ రహదారినుంచి బైపాస్ రహదారి వరకు ప్రస్తుతం సుమారు రూ.96లక్షలతో నిర్మిస్తున్న రోడ్డుకు నిధులు సరిపడకపోతే మరిన్ని నిధులు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, జెడ్పీవైస్ చైర్మన్ ఈట గణేశ్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, ఉప సర్పంచ్ కుమార్‌గౌడ్, ఎస్ఎంసీ చైర్మన్ రాములు, మాజీ ఉప సర్పంచ్ కృష్ణ, నాయకులు గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు పంచాయతీ భవనాలకు శంకుస్థాపన

కొత్తూరు: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గిరిజన దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం వైఎం తండా, మల్లాపూర్ తండాల్లో పంచాయతీ భవనాలకు ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ శంకుస్థాపన చేయనున్నట్లు ఎంపీడో శరత్‌చంద్రబాబు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

అర్హులందరికీ రూ.లక్షసాయం చేయండి

అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘునాథ్‌యాదవ్

షాద్‌నగర్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన బీసీ కులాలందరికి లక్ష చొప్పన సాయం అందించాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘునాథ్ యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీలకు లక్ష సాయం బీసీలలో కొందరికే ఇస్తున్నట్లు ప్రకటించడం సరికాదన్నారు. సబ్బండ బీసీ కులాలందరికి ఒకే పద్ధతిలో లక్ష సాయం అమలు చేయాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయాల్లో రద్దీని దృష్టిలో పెట్టుకొని కుల, ఆదాయ సర్టిఫికెట్లను అందించేందుకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని కోరారు. బీసీ ఉపకులాలైన కురుమయాదవ, ముదిరాజ్, గౌడ, పద్మశాలి తదితర కులాలందరికి లక్ష సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వెంకటేశ్ యాదవ్, రవీందర్, నక్క బాల్‌రాజ్, అశోక్‌యాదవ్ పాల్గొన్నారు.

'పట్టణ ప్రగతి'తో కొత్తరూపు



మహిళా సంఘాల సభ్యులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

శంకర్‌పల్లి: సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మున్సిపల్ పరిధిలోని మణి గార్డెన్‌లో పట్టణ ప్రగతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పారిశుద్ధ్య కార్మికులను, సిబ్బందిని సన్మానించారు. మహిళా సంఘాల సభ్యులకు పొదుపు రుణాల చెక్కులను అందించారు. అంతకు ముందు మున్సిపాలిటీకి చెందిన తడి-పొడి చెత్త సేకరణ ఆటోలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పట్టణ ప్రగతితో నగరాలు, పట్టణాలు కొత్త రూపు సంతరించుకున్నాయని చెప్పారు. పట్టణ రూపు రేఖలను మార్చి ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులను తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. పట్టణ ప్రగతిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, తాగునీటి వసతి, పారిశుద్ధ్య పనుల నిర్వహణ, పార్కుల ఏర్పాటు, మున్సిపాలిటీలో నర్సరీల ఏర్పాటు, డంపింగ్ యార్డులు, వైకుంఠధామాలు, విద్యుత్ సమస్యల పరిష్కారం, వీధి దీపాల ఏర్పాటు వంటి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఆర్డీఓ వేణుమాధవ్, శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్ , మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, వైస్ చైనకయన్ వెంట్‌రాంరెడ్డి, ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, తహసీల్దార్ నయీముద్దీన్, ఎంఆర్‌ఐలు విక్రంరెడ్డి, తేజ, ఏఎంసీ చైర్మన్ పాపారావు, పీఏసీఎస్ చైర్మన్ బద్దం శశిధర్‌రెడ్డి, కౌన్సిలర్లు శ్రీనాథ్‌గౌడ్, చంద్రమౌళి, రాధ, లావణ్య, జూలకంటి లక్ష్మమ్మ, శ్వేత, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు వాసుదేవ్‌కన్నా, పార్టీ మండల అధ్యక్షుడు కావలి గోపాల్, గోపులారం సర్పంచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

రిజర్వాయర్‌తో మండలం సస్యశ్యామలం

• ఎంపీపీ రవీందర్ యాదవ్



మాట్లాడుతున్న ఎంపీపీ రవీందర్ యాదవ్

కేశంపేట: ఉద్దండాపూర్ రిజర్వాయర్ ద్వారా మండలంలోని అన్ని గ్రామాలకు సాగునీరు అందుతుందని ఎంపీపీ ఎల్గనమోని రవీందర్ యాదవ్ అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో పలువురు సభ్యులు సమస్యలను లేవనెత్తారు. పాపిరెడ్డిగూడ సర్పంచ్, అల్వాల ఎంపీటీసీలు మాట్లాడుతూ చిన్నపాటి వర్షాలకే గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని సభదృష్టికి తీసుకువచ్చారు. కేశంపేటలో హరితహారంలో నాటిన మొక్కలను విద్యుత్ లైన్‌మెన్ తొలగించాడని సర్పంచ్ విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. 33 కేవీ విద్యుత్ ఇళ్ల మధ్యలోంచి ఉందని, సమస్యను పరిష్కరించాలని పాపిరెడ్డిగూడ సర్పంచ్ కోరారు. బస్సు సౌకర్యం లేక చాలా మంది విద్యార్థులు హాస్టళ్లకు వెళ్తున్నారని, బస్సులు సమయపాలన పాటించే విధంగా చూడాలని మండల విద్యాధికారి ప్రజాప్రతినిధులను, అధికారులను కోరారు. 15 రోజులుగా కొత్తపేట గ్రామంలో మంచినీరు సక్రమంగా రావడం లేదని ఆగ్రామ సర్పంచ్ అధికారులకు తెలిపారు. అల్వాల బిడ్జి వద్ద రక్షణ చర్యలు తీసుకోవాలని, అక్కడ తరచుగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఎంపీటీసీ తెలిపారు.

ఉపాధిహామీని ఎత్తివేసేందుకు కుట్ర!

ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయశాఖకు అనుసంధానం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరిందని ఎంపీపీ చెప్పారు. కానీ కేంద్రం ఉపాధిహామీని పూర్తిగా ఎత్తివేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. సర్పంచ్‌లకు నిధులు ఇవ్వకుండా కేంద్రం ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపించారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సహకారంతో నిధులు సమకూర్చుకొని గ్రామాల్లో అభివృద్ధి సాధించాలని సూచించారు. స్త్రీ శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ విశాల, వైస్ ఎంపీపీ అనురాధ, పీఏసీఎస్ చైర్మన్ జగదీశ్వర్‌గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, తహసీల్దార్ అజీంఅలీ, ఎంపీడీఓ రవిచంద్రకుమార్‌రెడ్డి, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఫిట్‌నెస్ లేని బస్సులపై చర్యలు తీసుకోవాలి

ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ ఇన్‌చార్జి శ్రీకాంత్

షాబాద్: ఫిట్‌నేస్ లేకుండా నడుపుతున్న ప్రైవేట్ పాఠశాలల బస్సులపై ఆర్టీఓ అధికారులు చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ ఇన్‌చార్జి బర్ల శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు సరైన బస్సులనే నడపాలని సూచించారు. స్థాయికి మించి విద్యార్థులను బస్సులలో ఎక్కించొద్దన్నారు. ఫీజుల పేరిట వసూళ్లకు పాల్పడొద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ప్రవీణ్, నిఖిల్, మధు, కిరణ్, మల్లేశ్, విజయ్, లోకేశ్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి

షాద్‌నగర్: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండలం దేవునిబండ తండా, రంగంపల్లి గ్రామాల్లో పార్టీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. దేవునిబండ తండా గ్రామ అధ్యక్షుడిగా వీరేష్‌నాయక్, ఉపాధ్యక్షులుగా ధశరథ నాయక్, జగన్ నాయక్, శంకర్ నాయక్, పాండు నాయక్, ప్రధాన కార్యదర్శులుగా లక్ష్మణ్‌నాయక్, జాను నాయక్, శ్రీను, యాదగిరి, శ్రీను, వివేక్, మోహన్, సభ్యులుగా సుమన్, భరత్, రాజు, సుభాష్, ఉదయ్, శ్రీను, కోటేశ్, వెంకటేశ్, జానీ, రాజు, నరేష్, మధు, సాయి, నరేందర్ శంకర్, గోపాల్, గణేశ్, రాజేందర్, రమేశ్, గోపాల సుమన్, చిన్ని, నరేశ్ తదితరులను ఎన్నుకున్నారు. అదేవిధంగా రంగంపల్లిలో గ్రామ కమిటీ అధ్యక్షుడిగా చెన్న కిష్టయ్య, ఉపాధ్యక్షులుగా చిన్న నర్సింలు, లక్ష్మణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా రవీందర్, సహాయ కార్యదర్శిగా రాజు, కోశాధికారిగా రఘు, తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమాల్లో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ పాల్గొన్నారు.

కేంద్రం నిధులతోనే తెలంగాణ అభివృద్ధి



ఇంటింటి ప్రచారంలో బీజేపీ నాయకులు

• వినియోగించుకోవడంలో బీఆర్ఎస్ విఫలం
• బీజేపీ సీనియర్ నాయకుడు విజయ్ కుమార్

శంకర్‌పల్లి: కేంద్రం నిధులతోనే తెలంగాణ అభివృద్ధి చెందిందని బీజేపీ చేవెళ్ల నియోజకవర్గం సీనియర్ నాయకుడు తులసీరాం విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మండలం మోకిల, మోకిలతండాలో గడప గడపకు బీజేపీ కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకొని మాట్లాడారు. దేశ అభివృద్ధితో పాటు తెలంగాణ సంక్షేమానికి కేటాయించిన నిధుల గురించి చెప్పారు. తెలంగాణకు కేంద్రం.. 42శాతం నిధులు పెంచిందని, మిషన్ భగీరథలో భాగంగా ఇంటింటికీ నల్లా పథకానికి జల జీవన్ పథకం కింద 2018-22 సంవత్సరం వరకు రూ.2,500కోట్లను ఇచ్చిందని వెల్లడించారు. ఆరేళ్లలో ఆహార సబ్సిడీ కింద రాష్ట్రానికి 26,766కోట్లను విడుదల చేసిందని, జీఎస్టీ పరిహారం కింద 2,379కోట్లు విడుదల చేసిందని పేర్కొన్నారు. కేంద్రం ప్రభుత్వం అందిస్తున్న నిధులను తెలంగాణ ప్రభుత్వం ఇతర పథకాలకు ఖర్చు చేస్తూ.. బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి నిధులు ఇవ్వడం లేదని బీఆర్ఎస్ మంత్రులు, నేతలు ఆరోపిస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం నిధులు వినియోగించుకోవడంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కేంద్రం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు ప్రభాకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రాములుగౌడ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ సింగ్, నాయకులు లక్ష్మీనివాస్, కుషాల్, హరినాథ్, హర్ష నాయక్, సుబ్యా నాయక్, రాజేష్ నాయక్, మన్య నాయక్, దశరథ్ నాయక్, హన్మంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ పేరుతో మోసం



విలేకరుల సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

• ఎన్నికల ముందు ప్రకటనలు చేయడం బీఆర్ఎస్ నేతలకు పరిపాటి
• కాంగ్రెస్ నియోజకవర్గ సమన్వయ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి

చేవెళ్ల: ఎన్నికల ముందు ప్రకటనలు చేసి ప్రజలను మోసం చేయడం బీఆర్ఎస్ నేతలకు పరిపాటిగా మారిందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించిన సమావేశంలో ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్యలు మాట్లాడుతూ చేవెళ్ల మున్సిపాలిటీ చేస్తామని ప్రకటించారు. దీనిపై స్పందించిన కాంగ్రెస్ నాయకులు ఏమి అభివృద్ధి చేశారని మున్సిపాలిటీగా మారుస్తారని ప్రశ్నించారు. గత ఎన్నికల సమయంలోనూ మున్సిపాలిటీ చేస్తామని ప్రకటించి రూ.15కోట్ల నిధులే వచ్చాయని చెప్పిన నాయకులు.. మళ్లీ ఎన్నికల సమీపిస్తుండడంతో మున్సిపాలిటీ అంశాన్ని తెరపైకి తెస్తున్నారని విమర్శించారు. పార్లమెంట్ కేంద్రంగా ఉన్న చేవెళ్లలో ఆర్డీఓ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సొంత భవనాలు లేవన్నారు. ఆర్టీసీ డిపోకే దిక్కులేదని మండిపడ్డారు. మున్సిపాలిటీగా మారిస్తే పేదలు ఇబ్బందులు పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. చేవెళ్ల పరిసర గ్రామాల ప్రజాభిప్రాయ సేకరణ చేసిన తర్వాతే మున్సిపాలిటీ ఏర్పాటుపై నిర్ణయం తీసుకోవాలన్నారు. గ్రామాలను కలపకుండా పట్టణప్రాంతాన్ని మున్సిపాలిటీగా మార్చాలన్నారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో డీసీసీ కార్యదర్శులు ఆగిరెడ్డి, మధుసుధన్‌గుప్తా, మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు సున్నపు వసంతం, పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, పామెన మాజీ సర్పంచ్‌లు గోపాల్‌రెడ్డి, బాలయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, చేవెళ్ల పట్టణ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు దామోదర్‌రెడ్డి, మల్లారెడ్డి, రవీందర్‌రెడ్డి, కుమార్ తదితరులు ఉన్నారు.

20 మందికి కంటి ఆపరేషన్లు

ఆమనగల్లు: మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామానికి చెందిన 20 మందికి ఉప్పల చారిటబుల్ ట్రస్టు అధ్వర్యంలో కంటి ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు ట్రస్టు చైర్మన్, తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ తెలిపారు. ట్రస్టు ఆధ్వర్యంలో గతంలో ఇర్విన్ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించగా శిబిరంలో 20మంది వృద్ధులకు కంటి ఆపరేషన్ అవసరమని గుర్తించినట్లు చెప్పారు. ఈ మేరకు కంటి ఆపరేషన్ల కోసం ఎంపిక చేసిన 20 మందిని శుక్రవారం హైదరాబాద్‌లోని కామినేని ఆస్పత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీశైలం, శ్రీను, వెంకట్‌నారాయణ ఉన్నారు.

పేదల సంక్షేమమే మోదీ ధ్యేయం

బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భానుప్రకాశ్



భానుప్రకాశ్‌ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

షాద్‌నగర్‌రూరల్: నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రధాని నరేంద్రమోదీ సుపరి పాలన అందిస్తున్నారని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భానుప్రకాశ్ అన్నారు. పట్టణంలోని అందెబాబయ్య కాంప్లెక్స్‌లో బీజేవైఎం రాష్ట్ర అదనపు కార్యదర్శి వంశీకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం బీజేపీ మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భానుప్రకాశ్ మాట్లాడుతూ.. తొమ్మదేళ్లుగా మోదీ అడుగడుగు ప్రజల అభివృద్ధే ఎజెండగా బీజేపీ ముందుకు సాగుతోందన్నారు. అభివృద్ధి, రక్షణ, సాంకేతిక రంగాల్లో కేంద్ర ప్రభుత్వం నూతన ఒరవడితో పనిచేస్తుందన్నారు. యువతకోసం వృత్తి నైపుణ్యత పథకాలను అమలు చేస్తూ చిరు వ్యాపారులకు ముద్ర రుణాలు, ప్రభుత్వ రాయితీలు అందేలా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ఆడ పిల్లలకు సుకన్య యోజనలాంటి అనేక పథకాలను తీసుకువచ్చామన్నారు. సీఎం కేసీఆర్ నియంతృత్వ పాలనతో విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత, గిరిజనులకు ఇచ్చిన హామీలను విస్మరించి దళిత వ్యతిరేకిగా మిగిలిపోయారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరే విధంగా ప్రతీ కార్యకర్త కృషి చేయాలన్నారు. అనంతరం పార్టీ నాయకులు భానుప్రకాశ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ విజయ్‌కుమార్, నాయకులు శ్రీవర్ధన్‌రెడ్డి, అందెబాబయ్య, అశోక్‌గౌడ్, భూపాలాచారి, మహేందర్‌రెడ్డి, మిథున్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, యాదీశ్, మురళి, వెంకటేశ్, అశోక్, శ్రీను, లష్కర్ నాయక్, రణధీర్, వెంకటేశ్, శ్రీశైలం, కుర్మయ్య, సుధాకర్, నర్సింహయాదవ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.